నమస్తే తెలంగాణ | శుక్రవారం 10 జనవరి 2025
FRIDAY, JANUARY 10, 2025

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంధర్‌రావు

చేవెళ్లటౌన్, జనవరి 9: ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా శాఖ 2025 నూతన క్యాలెండర్, డైరీని గురువారం రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంధర్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యయుల పైనే ఉందన్నారు. కార్యక్రమంలో జీటీఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరసింహ, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా మహిళా కార్యదర్శి సునీత, రాష్ట్ర బాధ్యులు సక్రూనాయక్ ఉన్నారు.

## క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు ఆర్థికసాయం



షాద్‌నగర్‌టౌన్, జనవరి 9: షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు కోసం మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అందజేసిన రూ.25వేల ఆర్థికసాయాన్ని గురువారం బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులకు అందజేశారు. క్రీడా ప్రాంగణం ఏర్పాటు కోసం గ్రామస్తులు, యువకులందరూ మాజీ ఎమ్మెల్యేను సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు ఆర్థికసాయాన్ని అందజేశారని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్‌పటేల్, శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణ, రవీందర్‌రెడ్డి, రామచంద్రయ్య, నర్సింహులు, రవీందర్, రామచంద్రయ్య, రవీందర్, అబ్దుల్‌కలాం, జనార్ధన్, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్, శ్రీనివాస్, మల్లేశ్, విద్యాసాగర్, జంగయ్య, యాదగిరిగౌడ్, మల్లేశ్, నర్సింహులు, జంగయ్య, సాగర్, బాలయ్య, కాలప్ప, ఆంజనేయులు, యాదయ్య, రవీందర్‌గౌడ్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం



ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అక్కాచెల్లెళ్లను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంచాల, జనవరి 9: మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన కొప్పుల భువనేశ్వరి, చెల్లెలు పరమేశ్వరీలకు విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్లుగా (ఏఈ) ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో గురువారం వారిని బీఆర్ఎస్ మండల నాయకుడు నర్సింగ్ వెంకటేశ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ అనిత ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దిలీప్‌రెడ్డి, సీహెచ్ విజయ్‌కుమార్, నాగేశ్‌గౌడ్, లింగం, సీహెచ్ జంగయ్య, సుధాకర్, కార్తీక్ పాల్గొన్నారు.

# ముమ్మరంగా బస్సుల తనిఖీ

**12 ట్రావెల్స్ బస్సులకు జరిమానా**



పెద్దఅంబర్‌పేటలో బస్సులను తనిఖీ చేస్తున్న ఆర్టీఏ అధికారులు

పెద్దఅంబర్‌పేట, జనవరి 9: నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఆర్టీఏ అధికారులు దాడులు చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సామర్థ్యానికి మించి ప్రయాణికులు తరలించే అవకాశం ఉండటంతో పెద్దఅంబర్‌పేటలోని ఓఆర్ఆర్ సమీపంలో విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై గురువారం తనిఖీలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులను తరలిస్తున్న 12 ట్రావెల్స్ బస్సులకు రూ.60వేల జరిమానా విధించారు. డీటీసీ సదానంద్, ఇబ్రహీంపట్నం ఆర్టీవో సుభాష్‌చంద్రరెడ్డి ఆదేశాలతో తనిఖీలు చేపట్టినట్టు ఎంవీఐలు సుశీల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, షేక్ మున్ని తెలిపారు. ఆర్టీఏ సిబ్బంది అనూష, రాఘవులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

**సీఐ శివప్రసాద్**



మండల కేంద్రంలోని ఫాంహౌస్‌లో తనిఖీ చేస్తున్న సీఐ శివప్రసాద్

కడ్తాల్, జనవరి 9: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ శివప్రసాద్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలో సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు... కిరాణ షాపులు, ఫాంహౌసులు, వాహనాలను ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అక్రమంగా మద్యం, గుట్కా అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫాంహౌసుల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా, అనుమతులేకుండా మద్యం సేవించినా క్రిమినల్ కేసులు తప్పవని పేర్కొన్నారు. అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. శాంతిభద్రతలకు ఆటంకం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ వరప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ ఏర్పాటుపై పునరాలోచించాలి

**ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి**

మొయినాబాద్, జనవరి 9 : ప్రభుత్వం మున్సిపాలిటీ ఏర్పాటుపై పునరాలోచించాలని కోరుతూ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబును మండల ప్రజలు వేడుకున్నారు. మొయినాబాద్‌ను మున్సిపాలిటీ ఏర్పాటు చేయవద్దని కోరుతూ గురువారం మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. జీవో 111 ఉండటం వలన మొయినాబాద్ మండల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, మున్సిపాలిటీ ఏర్పాటు చేయడం వలన మండలంలోని ప్రజల మీద పెనుభారం పడే అవకాశం ఉందని చెప్పారు. గ్రామ పంచాయతీలు ఉంటే వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ కార్యదర్శితో పాటు ఎంపీవో, ఎండీవో వంటి వ్యవస్థ ప్రజలకు పరిపాలన అందించడానికి సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కలిసి మున్సిపాలిటి ఏర్పాటు చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజు, జగన్‌మోహన్‌రెడ్డి, అశోక్‌యాదవ్, షాబాద్ ప్రవీణ్, జక్కరయ్య, రాజశేఖర్, సదానంద్‌గౌడ్ పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు

ఇబ్రహీంపట్నంరూరల్, జనవరి 9 : రాజకీయ కక్షతోనే రేవంత్ ప్రభుత్వం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఏనుగు భరత్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటుకు నోటుకేసులో అడ్డంగా దొరికిన రేవంత్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక వాటినుంచి ప్రజల ఆలోచనను మళ్లించేందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు ఎన్ని అక్రమ కేసులు పెట్టినా కేటీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామన్నారు. రేవంత్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## హై టెన్షన్ విద్యుత్ లైన్‌ను తొలగించండి

**ఉపముఖ్యమంత్రికి కాలనీవాసుల వినతి**



ఆమనగల్లు, జనవరి 9: ఆమనగల్లు పట్టణంలోని శ్రీకాంత్ కాలనీలో ఇండ్లపై ఉన్న హైటెన్షన్ విద్యుత్‌లైన్ తొలిగించాలని గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు ఆధ్వర్యంలో శ్రీకాంత్‌కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. సుమారు దశాబ్దాల క్రితం ఇండ్ల స్థలాలు, వ్యవసాయ భూములు ఉండేవని ప్రస్తుతం కాలనీగా ఏర్పడి నివాసాలు ఏర్పరుచుకుని నివసిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ హైటెన్షన్‌తో ఎంతో మందికి తీవ్రగాయాల పాలైనట్లు ఇంట్లోని గృహోపకరణ వస్తువులు దగ్ధమైనట్లు తెలిపారు. తమ ఇండ్లకు అవరోధంగా ఉన్న హైటెన్షన్ విద్యుత్ లైన్ తొలగించి తమ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. స్పందించిన ఆయన వెంటనే విద్యుత్ సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## మద్యం షాపులో చోరీ

**రూ.40 వేలు, మద్యం అపహరణ**



వైన్ షాప్ షెట్టర్ తెరిచిన దుండగులు

చేవెళ్ల రూరల్, జనవరి 9 : మద్యం షాపులో చోరీ జరిగిన ఘటన శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లిలోని సంగారెడ్డి రోడ్డులో ఉన్న సాయి దుర్గ వైన్స్‌లో గురువారం ఉదయం 3 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు షెట్టర్‌ను తొలగించి రూ.40 వేలు, కొన్ని మద్యం బాటిళ్లను అపహరించారు. క్లూస్ టీం, పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. వైన్స్ నిర్వాహకుడు రఘునందన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దివ్యాంగులకు బస్‌పాసులు అందజేత



కడ్తాల్, జనవరి 9: దివ్యాంగులకు అన్ని విధాలా తోడ్పాటును అందిస్తామని చరికొండ మాజీ ఎంపీటీసీ రాములుగౌడ్ అన్నారు. మండల పరిధిలోని చరికొండ గ్రామంలో 40 మంది దివ్యాంగులకు ఉచిత డిస్ట్రిక్ట్ బస్ పాసులను గురువారం స్థానిక నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు ప్రభుత్వం అందించే అన్ని రకాల సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదయ్య, చంద్రయ్య, మహేందర్, బుచ్చయ్య, హరిచంద్ర, మహేశ్, జగన్, గోపాల్, ముత్యం పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి



ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

చేవెళ్లటౌన్, జనవరి 9: చేవెళ్ల మండల కేంద్రంలోని శంకర్‌పల్లి చౌరస్తాలో గురువారం ట్రాఫిక్ ఏఎస్సై చంద్రనాయక్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, వాహనదారులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్‌రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేవెళ్ల డివిజన్ ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకూడదన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు ఉన్నారు.

# చైనా మాంజాను అమ్మితే కఠిన చర్యలు




మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీకాంత్

కడ్తాల్, జనవరి 9: ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తలకొండపల్లి ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వ్యాపారస్తులు చైనా మాంజాను అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. వీటి వల్ల మనుషులతోపాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. నైలాన్, సింథటిక్ ధారాలతో చేసిన మాంజాతో పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు తెలంగాణలో చైనా మాంజా వినియోగాన్ని నిషేధించినట్లు ఆయన వివరించారు. ఎవరైనా వీటిని అమ్మినా, అక్రమ రవాణా చేసినా 100కు డయల్ చేసి సమాచారామివ్వాలని కోరారు.

# గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

**వంటావార్పు నిర్వహించిన గ్రామస్తులు**



గట్టుఇప్పలపల్లిలో వంటావార్పు నిర్వహిస్తున్న గ్రామస్తులు

కడ్తాల్, జనవరి 9: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించే వరకు పోరాటం ఆగదని మండల సాధన సమితి నాయకులు అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 70వ రోజుకి చేరుకున్నాయి. గురువారం మండల కేంద్రం ఏర్పాటుకు మద్ధతు పలుకుతున్న వివిధ గ్రామాలు, తండాలకు చెందిన ప్రజలు గ్రామంలో భిక్షాటన చేశారు. అనంతరం ప్రధాన రహదారిపై వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసి ప్రజల కోరికను నెరవేర్చాలని తెలిపారు. మండలం ఏర్పాటుకు ప్రజలు చేస్తున్న పోరాటాలకు కాంగ్రెస్ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం కొత్త మండలాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ శరత్‌చంద్ర, కార్యదర్శులు ఆంజనేయులు, అనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వరద కాల్వలోకి మురుగునీరు మళ్లిస్తున్నారని

# సెంట్రల్ బ్యాంకు కాలనీవాసుల ఆందోళన

- **జలమండలి అధికారుల తీరుపై ఆగ్రహం, వాగ్వాదం**



జలమండలి విజిలెన్స్ అధికారులతో వాగ్వాదం చేస్తున్న సెంట్రల్‌బ్యాంకు కాలనీవాసులు

మన్సూరాబాద్, జనవరి 9: వరదనీటి ట్రంకులైన్‌లోకి మురుగునీటిని మళ్లించేందుకు జలమండలి అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ గురువారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి సెంట్రల్ బ్యాంకు కాలనీవాసులు ఆందోళనకు దిగారు. ఎల్‌పీటీ మార్కెట్ వెనుక ఉన్న బహుళ అంతస్తుల సముదాయల సివరేజ్ వాటర్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వరదనీటి కాలువలో కలవనివ్వమని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. గతంలోనూ వరదనీటి కాలువలోకి సదరు బహుళ అంతస్తుల నుంచి వచ్చే సివరేజ్‌ను వాటర్‌ను కలిపేందుకు అధికారులు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకోవడం తెలిసిందే.

వరదనీటి కాలువలోకి సివరేజ్‌ను కలపడంలేదని.. బహుళ అంతస్తుల సముదాయాల్లో ఏర్పాటు చేసిన ఎస్‌టీపీల్లో శుద్ధి అయిన వాటర్‌ను సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని వరద నీటి కాలువలోకి మళ్లిస్తున్నామని అధికారులు పేర్కొంటున్నారు. విజిలెన్స్ సీఈఓ జ్ఞానేశ్వర్‌రెడ్డి, జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డి, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ సురేశ్ ఇచ్చిన వివరణపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు బహుళ అంతస్తుల్లో పూర్తిస్తాయిలో ఎస్‌టీపీలు ఇప్పటికీ ఏర్పాటు కాలేదని కాలనీవాసులు ఆరోపించారు. వరదనీటి కాలువలోకి ఎల్‌పీటీ మార్కెట్ వెనుక ఉన్న బహుళ అంతస్తుల సివరేజ్‌ను కలపొద్దని స్టే ఉందని కాలనీ పక్షాన హైకోర్టులో కేసు వేసిన న్యాయవాది ప్రభాకర్‌శర్మ జలమండలి అధికారులకు తెలిపారు. ఆ వివరాలను శుక్రవారం అందజేస్తామని తెలుపడంతో జలమండలి అధికారులు పనులను నిలిపివేశారు. కాగా జలమండలి అధికారుల వ్యవహరిస్తున్న తీరు పట్ల కాలనీ అధ్యక్షుడు జక్కిడి తిరుమల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి రాకేష్‌సింగ్, ఉపాధ్యాక్షులు విద్యాసాగర్, బైరవ్‌రెడ్డి, కార్యవర్గసభ్యుడు గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ సెంటర్ ప్రారంభం



శంషాబాద్‌లోని ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ సెంటర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, సూపరింటెండెంట్ మైలారం దుర్గలత తదితరులు

శంషాబాద్ రూరల్, జనవరి 9 : శంషాబాద్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ సెంటర్‌ను గురువారం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ మైలారం దుర్గలత,మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, రాష్ట్ర నాయకుడు గణేష్‌గుప్త, మైలారం సులోచన, కౌన్సిలర్లు రేఖ గుప్త, సంజెయ్‌యాదవ్, అజెయ్ పలువురు వైద్యులు, నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలి



యువకులకు క్రికెట్ కిట్‌ను అందజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్

కడ్తాల్, జనవరి 9: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక యువతకు ఆయన క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిభ గల క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహకం అందించాలన్నారు. కార్యక్రమంలో నాగరాజు, గణేశ్, శ్రీను, మహేశ్, బాలకృష్ణ, సాయి, మల్లేశ్, శివ, రామకృష్ణ, నాగార్జున్ పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత



నాదర్‌గుల్‌లో అక్రమ నిర్మాణాలను జేసీబీతో కూల్చివేయిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

బడంగ్‌పేట, జనవరి 9 : అక్రమ నిర్మాణాలపై అధికారులు కన్నెర్ర జేశారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కమిషనర్ సరస్వతి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి లాలప్ప గురువారం జేసీబీ సహాయంతో కూల్చివేయించారు. నాదర్‌గుల్ సర్వే నెంబర్ 180/ఏలో 1100 చదరపు గజాల స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టారని ఫిర్యాదులు రావడంతో షెడ్డును కూల్చివేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. అనుయతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా మున్సిపాలిటీ 2019 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని, ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో అనుమతి లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే వాటిని వదిలేసి అధికారులు ఒక షెడ్డును మాత్రం కూల్చివేయడం ఎంత వరకు సమంజసమని పలు వురు వాపోతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ముందే బహుళ అంతస్తుల నిర్మాణాలు అక్రమంగా కడుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని బాధి తులు పేర్కొంటున్నారు. అధికారుల తీరుపై మండి పడుతున్నారు.

## ఒకరిద్దరు పార్టీ మారినా.. బీఆర్ఎస్‌కు నష్టం లేదు

శంషాబాద్ రూరల్, జనవరి 9 : ఒకరిద్దరు పార్టీ మారినా బీఆర్ఎస్‌కు ఎలాంటి నష్టంలేదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మగోపాల్ తెలిపారు. గురువారం మండలంలోని చౌదర్‌గూడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకరిద్దరు పార్టీ మారితే బీఆర్ఎస్‌కు ఎలాంటి నష్టంలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షే మ పథకం అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కాని ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక సంక్షేమ పథకం అందలేదన్నారు. కాని గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పార్టీ మారి 200 మంది మారిన్నట్లు ప్రచారం చేసుకోవడం మంచిపద్ధతి కాదన్నారు. అధికారం ఎక్కడ ఉంటే వారు ఆ పార్టీలోకి వెళ్తారని విమర్శించారు. సమావేశంలో పార్టీ నాయకులు బుక్క సుధాకర్, బక్క ప్రశాంత్, రాము, కుమార్, అశోక్, శ్రీనివాస్, రాజు, సంతోష్ పాల్గొనారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు గోపాల్


## ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి



కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

కందుకూరు, జనవరి 9: ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించనున్నట్లు వివరించారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బాల్‌రాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆశలతో ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరీ చేయించుకుంటూ, వారిని నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. ఉద్యోగ భద్రత లేదని, ఫిక్స్‌డ్ వేతనం ఖరారు చేయడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడతామని హెచ్చరించారు, నెలకు రూ.18వేల వెతనం అందించి రూ, 20లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేశ్వరం మండల కన్వీనర్ శేఖర్, ఆశా కార్యకర్తలు ముంతాజ్, అప్రోచ్,శ్రీలత,జయసుద, ప్రేమలత, అనిత, సురేఖ, సంధ్య, గీత పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



చేవెళ్లటౌన్, జనవరి 9: విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదువాలని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో గొల్లపల్లి గ్రామానికి చెందిన దాత బీఆర్ఎస్ నాయకులు విష్ణుశగౌడ్ 230 మంది విద్యార్థులకు చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్యతో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతిలో 100శాతం మార్కులు సాధించిన విద్యార్థినులకు ఆర్డీవో, చేవెళ్ల తహసీల్దార్ రూ.1000 చొప్పున అందివ్వడంతో పాటు 10/10 జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థికి రూ.10వేల చొప్పున బీఆర్ఎస్ పార్టీ నాయకుడు విష్ణుశగౌడ్ నగదు బహుమతి అందివ్వనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేతారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.